రామయ్యకు ముత్తంగి అలంకరణ

రామయ్యకు నిత్య కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భద్రాచలం, జనవరి 1: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో సోమవారం సందర్భంగా అంతరాలయంలోని మూలవరులకు బెంగళూరు భక్తులు రూ.30 లక్షలతో తయారు చేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక తొడుగులను ధరింపజేశారు. ఈ ప్రత్యేక వస్త్రాలంకరణలో సీతారామ, లక్ష్మణ మూర్తులు మరింత రమణీయంగా దర్శనమిచ్చారు. దీంతో భక్తులు స్వామిని దర్శించి పరవశించిపోయారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు, నిత్య బలిహరణం, నిత్య హోమాలను భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడ మండపానికి తీసుకొని వచ్చి శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి ప్రసాదాలను, శేష వస్త్రాలను అందజేశారు.

రేపు రామాలయం హుండీల లెక్కింపు

భద్రాద్రి సీతారామచంద్రస్వామివారి ఆలయ హుండీలను బుధవారం లెక్కించనున్నట్లు దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 8 గంటలకు రామాలయంలో ప్రాంగణంలో ఉన్న చిత్రకూట మండపంలో ఆలయ హుండీలను తెరిచి.. భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకలను దేవాలయ అధికారుల సమక్షంలో లెక్కించనున్నట్లు వివరించారు.

కానిస్టేబుళ్లకు ప్రశంసా పత్రాల ప్రదానం

కానిస్టేబుళ్లకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న దేవస్థానం ఈవో రమాదేవి

భద్రాచలం, జనవరి 1: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా విధుల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన కానిస్టేబుళ్లు గుంజా శ్రీను, వీరేంద్రనాథ్, రాజేశ్, రవీందర్, రామకృష్ణలకు దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. అధ్యయనోత్సవాల్లో రేయింబవళ్లూ శ్రమించి అంకితభావంతో విధులు నిర్వహించిన సిబ్బందిని అభినందిస్తున్నామని అన్నారు.

వీరభద్రం సేవలు విశిష్టమైనవి: జడ్పీ చైర్మన్

ఎంపీటీసీ వీరభద్రాన్ని సన్మానిస్తున్న జడ్పీ చైర్మన్ కంచర్ల, ఎంపీపీ శాంతి

చుంచుపల్లి, జనవరి 1: సింగరేణిలో నాయకుడిగా, ప్రజాసేవకుడిగా ఎంపీటీసీ కూసన వీరభద్రం విశిష్ట సేవలు అందించారని జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. సింగరేణిలో ఆదివారం పదవీ విరమణ చేసిన వీరభద్రాన్ని సోమవారం జడ్పీ కార్యాలయంలో శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడారు. అనంతరం పదవీ విరమణ, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ బాదావత్ శాంతి, లక్ష్మారెడ్డి, జేబీ మోహన్, విజేందర్, రామిరెడ్డి, రాపెల్లి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

FLAT FOR SALE

★ కొత్తగూడెం, గౌతమ్‌నగర్ ఏరియాలలో 3 అంతస్తుల బిల్డింగ్, 1st Floor, 2nd Floor అమ్మబడును. పడమర ముఖం కొత్త డబుల్‌బెడ్ రూం ప్లాట్లు కబ్‌బోర్డ్స్ కలిగి ఉంది. బ్యాంక్ లోన్ సౌకర్యంకలదు., సెల్ : 9398923124
KMM

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

INDUSIND BANK LTD.
LIGHT COMMERCIAL VEHICLE FOR SALE
1). MAHINDRA BOLERO CAMPER GOLD BS VI, TS04UD6833, MODEL - 2021
Cell:7338930766
H NO 6-2-102/2, BESIDE POLAS BAKERY NEXT ROAD, JAMMIBANDA, NEAR ZP CENTRE, KHAMMAM -507002

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

కొత్తగూడెం అర్బన్ : వనమాకు శుభాకాంక్షలు తెలుపుతున్న కౌన్సిలర్లు

ఇల్లెందు రూరల్ : ఎమ్మెల్యే కోరం కనకయ్యను సన్మానిస్తున్న సింగరేణి జీఎం

మణుగూరుటౌన్ : కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే పాయం, డీఎస్పీ రాఘవేంద్రరావు

అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

కొత్తగూడెం అర్బన్ : కేక్ కట్ చేస్తున్న జిల్లా న్యాయమూర్తి వసంత్ పాటిల్

పాల్వంచ రూరల్ : చర్చిలో దుస్తులు పంపిణీ చేస్తున్న పాస్టర్లు

నూతన సంవత్సర వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు అంబరాన్నంటేలా ఉత్సాహంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి వేళ 2023కు వీడ్కోలు చెప్పి 2024కు స్వాగతం పలికారు. నూతన సంవత్సరం ప్రవేశించిన సందర్భంగా యువతీ యువకులు కేరింతలు కొట్టారు. పలుచోట్ల డీజేలు పెట్టుకొని నృత్యాలు చేశారు. సాంస్కృతి ప్రదర్శనలు నిర్వహించారు. పిల్లలు కూడా ఆడిపాడారు. ఇక మహిళలైతే తమ ఇళ్ల ముంగిళ్లను ముగ్గులతో తీర్చిదిద్ది రంగులు అద్దారు. అనంతరం అన్ని వయసుల వారూ పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అర్ధరాత్రి వేళ అందరూ నూతన సంవత్సర కేకులు కట్ చేశారు. పట్టణాల్లో అర్ధరాత్రి వరకూ రెస్టారెంట్లు, బిర్యానీ పాయింట్లు, మిఠాయిలు, కేకుల దుకాణాల కళకళలాడాయి. సోమవారం తెల్లవారుజామున సమీప తలంటు స్నానాలు చేసి సమీప ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. దీంతో దేవాలయాలు కిటకిటలాడాయి. పాల్వంచ మండలం పెద్దమ్మతల్లి ఆలయంలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు.

– నమస్తే నెట్‌వర్క్

పాల్వంచరూరల్ : పెద్దమ్మతల్లిని దర్శించుకుంటున్న భక్తులు

కేటీపీఎస్ 7వ దశ సీఈ వెంకటేశ్వరరావుకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు చెబుతున్న చారుగుండ్ల రమేశ్

కేటీపీఎస్ 5,6 దశల సీఈ ప్రభాకర్‌రావుకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న బీసీ ఉద్యోగులు

ఇల్లెందు రూరల్ : మాట్లాడుతున్న ఏరియా జీఎం జాన్ ఆనంద్

కొత్తగూడెం టౌన్‌లో విజయ విగ్నేశ్వరస్వామి ఆలయంలో జడ్పీ చైర్మన్ పూజలు

దుమ్ముగూడెంలో న్యూ ఇయర్ సంబురాల్లో యువకులు

మణుగూరుటౌన్ : కార్మికులకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీబీజీకేఎస్ నాయకులు

అశ్వారావుపేట రూరల్ : తిరుమలకుంటలో కేక్ కట్ చేస్తున్న ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షుడు శ్రీనివాస్

పాల్వంచరూరల్ : పెద్దమ్మతల్లిని దర్శించుకున్న పోలీస్ అధికారులు

ఇల్లెందు : డైలీని ఆవిష్కరిస్తున్న ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రికరెడ్డి

మణుగూరుటౌన్ : కేక్ కట్ చేస్తున్న జీఎం రామచందర్, అధికారులు

కొత్తగూడెం అర్బన్ : న్యూఇయర్ కేక్ తినిపించుకుంటున్న ఆటోడ్రైవర్లు

ఇల్లెందు రూరల్ : చర్చిలో చీరెలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ చాట్ల భాగ్యమ్మ

సారపాక : టీఎన్‌టీయూసీ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఐటీసీ యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతి

అశ్వారావుపేటలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు

చుంచుపల్లి : కూనంనేనిని సన్మానిస్తున్న సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు

రామవరం : రుద్రంపూర్ ప్రగతివనంలో చిన్నారుల సందడి

అన్నపురెడ్డిపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు

కొత్తగూడెం టౌన్ : గణేశ్ టెంపుల్‌లో కిటకిటలాడుతున్న భక్తులు

చండ్రుగొండలో నూతన సంవత్సర వేడుకల్లో ఎస్సై రవికుమార్, యువకులు

బూర్గంపహాడ్‌లో కేక్ కట్ చేస్తున్న పాత్రికేయులు

సీహెచ్‌సీ సూపరింటెండెంట్‌గా డాక్టర్ విజయకుమార్

బాధ్యతలు చేపట్టిన డాక్టర్ విజయ్‌కుమార్

అశ్వారావుపేట, జనవరి 1: అశ్వారావుపేట సామాజిక ఆర్యో కేంద్రం (సీహెచ్‌సీ) సూపరిటెండెంట్‌గా డాక్టర్ బీ.విజయకుమార్‌ను నియమిస్తూ డీసీహెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు సూపరింటెండెంట్‌గా ఉన్న డాక్టర్ పూర్ణచంద్ అనారోగ్య కారణాలతో సెలవుపై వెళ్లారు. దీంతో ఆయన స్థానంలో అత్యవసర విభాగంగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ విజయకుమార్‌ను సూపరింటెండెంట్‌గా నియమిమించారు. ఈ మేరకు సోమవారం ఆసుపత్రిలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. వైద్యుడు కృష్ణకాంత్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పూరిల్లు దగ్ధం

కరకగూడెం, జనవరి 1: మండలంలోని మోతే గ్రామానికి చెందిన మెంతిని శంకర్‌కు చెందిన పూరిల్లు ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఆదివారం అర్ధరాత్రి దగ్ధమైంది. గ్రామస్తులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన శంకర్ పంచాయతీ కార్యాలయంలో గుమస్తాగా విధులు నిర్వహిస్తున్నాడు. రాత్రి నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఇంట్లో మంటలు చెలరేగడంతో గమనించిన కుటుంబ సభ్యులు బయటకు పరుగులు తీశారు. ఇల్లు పూర్తిగా కాలిబూడిదయిందని సర్వం కోల్పోయామని బాధితుడు శంకర్ వాపోయాడు.

దుస్తుల పంపిణీ

పాల్వంచ రూరల్, జనవరి 1: మండలంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలోని విద్యార్థినులకు నూతన సంవత్సరం సందర్భంగా యేసు కరుణా సువార్త మందిరానికి చెందిన ప్రముఖులు సోమవారం దుస్తులు, దుప్పట్లను అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థినులకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్ సురేశ్, ప్రభుదాస్, రవి, కిరణ్, లక్ష్మణ్, ప్రీతమ్, రాజు, మధు, జగదీశ్, కాటయ్య, విజయ్, కృపాకర్, రంజిత్, నాని పాల్గొన్నారు.

'బొగ్గు రవాణాను అడ్డుకుంటాం'

టేకులపల్లి, జనవరి 1: ప్రస్తుత ధరల ఆధారంగా కాంట్రాక్టర్లు టెండర్లు వేయకపోతే కేవోసీ నుంచి బొగ్గు రవాణాను అడ్డుకుంటామని కేవోసీ టిప్పర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడు బానోత్ రామానాయక్, నేలవల్లి నరసింహారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో లారీ ఓనర్స్ అసోషియేషన్ సమావేశంలో వారు మాట్లాడారు. లారీలే ఆధారంగా చేసుకుని జీవనం సాగిస్తున్నామని, సమస్య పరిష్కరించకపోతే బొగ్గు రవాణా అడ్డుకుంటామన్నారు. ఎస్.గోపి, మోహన్, రామా, రామారావు, రమేశ్ పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

కరాటే విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే పాయం

మణుగూరుటౌన్, జనవరి 1: మణుగూరులో నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినట్లు సీనియర్ కరాటే మాస్టర్ కాశిమల్ల పద్మ (బ్లాక్‌బెల్ట్) తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కరాటేలో శిక్షణ పొందుతున్న విద్యార్థులను, శిక్షకులను అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, నేటి సమాజంలో ఆడపిల్లలు కరాటే సాధన చేసి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. కరాటే అకాడమీ మాస్టర్ కేశవ్‌గౌడ్, జక్కుల యామిని(బ్లాక్‌బెల్ట్), విద్యార్థులు పాల్గొన్నారు.

కనకదుర్గకి స్వర్ణ నేత్రాల సమర్పణ

భద్రాచలం, జనవరి 1: భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద ఉన్న శ్రీకనకదుర్గమ్మ వారికి పట్టణానికి చెందిన కిలారు ప్రకాశ్, ఝాన్సీ దంపతులు స్వర్ణ నేత్రాలను సమర్పించారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ప్రకాశ్ దంపతులు 5 గ్రాముల పసిడితో బంగారు కళ్లను తయారు చేయించి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు విశ్వనాథ శర్మ పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

అశ్వారావుపేట, జనవరి 1: వేదింపులను తట్టుకోలేక వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల పరిధిలోని పేరాయిగూడెంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పేరాయిగూడెం పంచాయతీ మోడల్ కాలనీకి చెందిన పొదిలి గౌరి (22)కి ఏడాది క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా నందిగామకు చెందిన గోపినాథ్‌తో వివాహమైంది. భర్త లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. భార్యపై అనుమానంతో భర్త గోపినాథ్ వేధింపులకు గురి చేస్తున్నాడు. వేధింపులు తాళలేక కొద్ది రోజుల క్రితం పుట్టింటికి వచ్చింది. పుట్టింటికి వచ్చినప్పటికీ భర్త వేధింపులకు గురి చేస్తున్నాడు. దీంతో మన స్థాపం చెందిన గౌరి ఆదివారం కుటుంబ సభ్యులు చర్చికి వెళ్లిన సమయంలో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి బత్తిన తిరుమలరావు ఫిర్యాదుతో సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. గౌరికి 3 నెలల బాబు ఉన్నాడు.